ఎడిటర్ :
మంచె శరత్ చంద్ర

సంపుటి : 13
సంచిక : 247

పేజీలు : 5 వెల రూ. 2/-

మంగళవారం
30 సెప్టెంబర్ 2025

PUBLISHED FROM :
HYDERABAD

AM న్యూస్
ప్రతిదినం ప్రత్యేకం
www.amnews7.com

## అత్యధిక స్థానాల్లో గెలుపే లక్ష్యం

'స్థానిక' పోరులో ఇన్‌ఛార్జి మంత్రులు, ఎమ్మెల్యేలదే కీలక బాధ్యత
ముఖ్య నేతల రాష్ట్రస్థాయి సమావేశానికి కాంగ్రెస్ కసరత్తు

2 లో

# స్థానిక ఎన్నికలకు మోగిన నగారా

- అక్టోబరు 9న నోటిఫికేషన్
- రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు
- పంచాయతీలకు మూడు విడతల్లో..
- నవంబరు 11 వరకు కొనసాగనున్న ప్రక్రియ
- షెడ్యూలు విడుదల
- అమల్లోకి వచ్చిన 'కోడ్'

2 లో




## జర్నలిస్టులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది

- రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క



2 లో

## వారు కాంగ్రెస్‌లో చేరడం ప్రత్యక్షంగా చూశారా?

- ఆ సమయంలో మీరు అక్కడ ఉన్నారా?
- మీడియా కథనాలను ఆధారాలుగా ఎలా చూపుతారు?
- ఫిర్యాదు చేసిన భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలపై న్యాయవాదుల ప్రశ్నల వర్షం
- తాము సమర్పించిన ఆధారాలు సరైనవేనని ఎమ్మెల్యేల స్పష్టీకరణ
- పార్టీ ఫిరాయింపులపై అసెంబ్లీ స్పీకర్ సమక్షంలో విచారణ




2 లో

# బతుకమ్మ వైభవం

రెండు గిన్నిస్ రికార్డులు కైవసం
సరూర్‌నగర్ స్టేడియంలో ఆడిపాడిన ఆడపడుచులు
రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు
చిత్తూ.. చిత్తూల బొమ్మ.. గిన్నీసుకెక్కెనమ్మా..

2 లో



# జర్నలిస్టులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది



**స్టేట్ బ్యూరో చీఫ్ హైదరాబాద్ సెప్టెంబర్ 29 :**
జర్నలిస్టులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారంనాడు నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమి ఆడిటోరియంలో జర్నలిస్టుల సంక్షేమ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హజయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మీడియా రంగంలో వృత్తిని కొనసాగిస్తూ అమరులైన జర్నలిస్టులకు జోహర్లు అర్పించారు. జర్నలిస్టులు సమాజంలోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తారన్నారు. అదే విధంగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పని చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు అని అన్నారు. అందుకు నిదర్శనం తెలంగాణ ఉద్యమంలో ప్రజల అకాంక్షల మేరకు తమ ఉద్యోగాలు ఉంటాయే ఉండవో అనే సందర్భంగా తెలంగాణ లోని గ్రామీణ విలేకరి నుండి ఉన్నత జర్నలిస్టుల వరకు ప్రతి ఒక్కరు తెలంగాణ ఉద్యమంలో పాల్గొని మిగతా సమాజానికి ఆదర్శంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. తెలంగాణ మీడియా అకాడమి చనిపోయిన జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థిక చేయూతను అందించడం వలన ఆయా కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని ఆమె అన్నారు. అదే విధంగా జర్నలిస్టులకు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించడానికి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం వలన క్షేత్రస్థాయిలోని విలేకరులకు ఎంతో మేలు జరుగుతోందన్నారు. ప్రభుత్వం చేపట్టిన గృహా నిర్మాణ పథకంలో ఇండ్లు లేని జర్నలిస్టులకు ఇండ్లను కేటాయించాలని, మరణించిన కుటుంబాలకు హెల్త్ కార్డులు అందజేసేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి తెలియజేశారు. సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సి.హెచ్. ప్రియాంక మాట్లాడుతూ, మీడియా అకాడమి భవనం బహుళ అంతస్తులలో కొనసాగుతున్నందున అందులో శిక్షణ కొరకు ఆడిటోరియం ఉండడంతో జర్నలిస్టులకు ఏ.ఐ., సోషల్ మీడియా, భాషపై పట్టు కోసం నిరంతరం జర్నలిస్టులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. అదే జర్నలిస్టుల సౌకర్యార్ధం కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరరీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి సూచన మేరకు క్షేత్రస్థాయిలో పని చేస్తున్న పౌర సంబం ధాల అధికారులకు మీడియా అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణను ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, 18 మంది మరణించిన వర్కింగ్ జర్నలిస్టుల ప్రతి కుటుంబానికి ఒక లక్ష రూపాయలు, అయిదు సంవత్సరాల వరకు పెన్షన్ మంజూరు చేసినట్లు ఆయన తెలి పారు. ప్రమాదాలు/ దీర్ఘకాలికంగా అనారోగ్యం బారిన పడిన ఆరుగురు వర్కింగ్ జర్నలిస్టులకు లక్ష రూపాయలు, ఒక జర్నలి స్టుకు యాభై వేలు, మొత్తం 24 లక్షల 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కులను మంత్రి చేతుల మీదుగా లబ్దిదారులకు అంద జేయడం జరిగింది. ఇప్పటికే కొన్ని జిల్లాలలో శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. అంతేగాక ఏ.ఐ., సోషల్ మీడియా, ఉర్దూ, గిరిజన జర్నలిస్టులకు ప్రత్యేక వర్క్ షాప్ లు నిర్వహించి వృత్తిలోని నైపుణ్యాలను ఏలా పెంపొందించు కోవాలో జర్నలిస్టులకు వివరించి అవగాహన కలిగిస్తున్నట్లు ఆయన తెలిపారు. త్వరలోనే ములుగు జిల్లాలో శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు చైర్మన్ మంత్రికి తెలియజేశారు. జర్నలిజం వృత్తిలో పని వత్తిడి కారణంగా అకాల మరణాలు, అనారోగ్యాల పాలు అవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సంక్షేమ నిధులపై వచ్చే వడ్డీని మాత్రమే జర్నలిస్టుల సంక్షేమానికి వినియోగిస్తున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, జర్నలిస్టు నాయకులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వైభవం



హైదరాబాద్– సరూర్‌నగర్ :
"ఒక్కేసి పువ్వేసి చందమామ.." అంటూ అతివలు ఆడిపాడిన బతుకమ్మ వేడుక గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించుకుంది. గిన్నిస్ రికార్డు సాధనే లక్ష్యంగా హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 63 అడుగుల ఎత్తు, 11 అడుగుల వెడల్పు, ఏడు టన్నుల పుష్పాలతో ఏర్పాటు చేసిన 'భారీ బతుకమ్మ'తో పాటు.. 1,354 మంది అతివలు భారీ బతుకమ్మ చుట్టూ చేరి లయబద్ధంగా ఆడినందుకు 'అతిపెద్ద జానపద నృత్యానికి' రెండు గిన్నిస్ వరల్డ్ రికార్డులు దక్కాయి. దీనికి సంబంధించిన వివరాలను గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు వెల్లడించారు. ఆయా ధ్రువపత్రాలను మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్కకు అందజేశారు.

బతుకమ్మ ఖ్యాతి ప్రపంచానికి చాటాం: మంత్రులు..

ఈ సందర్భంగా మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క మాట్లాడుతూ.. 'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రెండు నెలల నుంచి బతుకమ్మ వేడుకలకు ప్రణాళికలు చేశాం. గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కడంతో బతుకమ్మ ఖ్యాతిని ప్రపంచానికి చాటాం. గల్లీ నుంచి గ్లోబల్ వరకు రాష్ట్ర ఆడపడుచులు సత్తా చాటారు. వీరందరి జీవితాల్లో వెలుగులు నిండాలి' అని ఆకాంక్షించారు. అనంతరం గాయకులు పాడిన పాటలకు వేల సంఖ్యలో హాజరైన ఆడపడుచులు బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పర్యాటక శాఖ ఎండీ వల్లూరి క్రాంతి, సంగీత నాటక అకాడమీ, సాంస్కృతిక సారథి ఛైర్‌పర్సన్‌లు అలేఖ్య పుంజాల, వెన్నెల గద్దర్, అరుణోదయ విమలక్క తదితరులు పాల్గొన్నారు.
వేడుకలకు ప్రపంచ సుందరి ఓపల్ సుచాతతోపాటు, కాంటినెంటల్ డెలిగేట్స్ పాల్గొన్నారు. భారతీయ సంప్రదాయం ఉట్టిపడేలా దుస్తులు ధరించి సందడి చేశారు. మంత్రులు, ఇతర మహిళా ప్రజాప్రతినిధులతో చుట్టూ చేరి బతుకమ్మ ఆడి ఉత్సాహపరిచారు.

పుడమిపై పూల సింగిడి.. వరంగల్ సాంస్కృతికం, సోమాజిగూడ, హుస్నాబాద్, న్యూస్‌టుడే: సద్దుల బతుకమ్మ వేడుకలు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఆడపడుచులు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మకు పూజలు చేశారు. ఆటపాటలు, బృంద నృత్యాల అనంతరం జలాశయాల్లో నిమజ్జనం చేశారు. ఓరుగల్లులో సంబరాలు అంబరాన్నంటాయి. హనుమకొండలోని పద్మాక్షి గుండం, వడ్డేపల్లి బండ్, తదితర ప్రధాన కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన వేడుకలకు మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రాజ్‌భవన్‌లో జరిగిన వేడుకల్లో ఉద్యోగులు, వారి కుటుంబాలతో కలిసి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఆయన సతీమణి సుధాదేవ్ వర్మ పాల్గొన్నారు. గవర్నర్ దంపతులు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ ఆడి నిమజ్జనం చేశారు. ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ అధికారుల సతీమణులు, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు మోగిన నగారా

**హైదరాబాద్:**
రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని సోమవారం ఎన్నికల షెడ్యూలు విడుదల చేశారు. తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు... ఆ తర్వాత సర్పంచి, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరుపుతామని, ఐదు దశల్లో జరిగే ఎన్నికల ప్రక్రియ అక్టోబరు 9న ప్రారంభమై నవంబరు 11న ముగుస్తుందని ఆమె తెలిపారు. రెండు విడతల్లో జరిగే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు వచ్చే నెల 9న... మూడు విడతల్లో జరిగే సర్పంచి, వార్డు స్థానాల ఎన్నికలకు 17న నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించారు. సోమవారం హైదరాబాద్‌లోని తమ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. "ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్సులు, సిబ్బంది వివరాలతో పాటు రిజర్వేషన్ల ప్రక్రియను పంచాయతీరాజ్ శాఖ పూర్తి చేసి... మాకు గెజిట్లను అందించింది. వార్డు, సర్పంచి, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల ఖాళీల వివరాలను అందజేసింది. ఆయా స్థానాల వారీగా ఓటర్ల జాబితాలను ఇప్పటికే ముద్రించారు. సమస్త సమాచారం సిద్ధం కావడంతో ఎన్నికల నిర్వహణకు నిర్ణయించి షెడ్యూలు జారీ చేస్తున్నాం. సర్పంచి, వార్డు సభ్యులకు ఎన్నికల పోలింగ్ పూర్తయిన అనంతరం అదే రోజు ఓట్ల లెక్కింపు చేపడతాం. ఎన్నికల కోడ్ తక్షణం అమల్లోకి వచ్చింది. దీన్ని పకడ్బందీగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలిస్తున్నాం" అని రాణి కుముదిని పేర్కొన్నారు.

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని

అక్కడ ఎన్నికల్లేవు.. వివిధ కారణాలతో న్యాయస్థానాలు స్టే విధించిన కారణంగా 14 ఎంపీటీసీ, 27 సర్పంచి, 246 వార్డు స్థానాలకు ఎన్నికలను నిలిపివేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. ఇందులో ములుగు జిల్లా మంగపేట మండలంలోని 14 ఎంపీటీసీ, 25 సర్పంచి, 230 వార్డులుండగా.. కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని రెండు సర్పంచి, 16 వార్డు స్థానాలకూ ఎన్నికలు నిర్వహించడం లేదని పేర్కొంది.

ముగ్గురు పిల్లలుంటే అనర్హులే... గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ముగ్గురు పిల్లలుంటే అనర్హత వేటు నిబంధన ఈ ఎన్నికల్లోనూ అమలు కానుంది. దీన్ని సడలించేందుకు పంచాయతీరాజ్‌శాఖ ప్రతిపాదనలు సమర్పించినా.. జనాభా రేటుపై శాస్త్రీయ సమాచారం లేదనే కారణంతో ప్రభుత్వం తొలుత తిరస్కరించింది. ఆ తర్వాత ఇటీవల పునరాలోచన చేసినా... శాసనసభలో చట్టాన్ని సవరించాల్సి ఉన్నందున సమయాభావం కారణంగా జరపలేదు. దీంతో ముగ్గురు పిల్లలున్నవారు ఈ ఎన్నికల్లో పోటీకి అనర్హులని అధికారులు ప్రకటించారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్
మొదటి విడత ఎంపీటీసీ (2,963), జడ్పీటీసీ (292) ఎన్నికలు
నామినేషన్ల స్వీకరణ ప్రారంభం: అక్టోబరు 9
చివరి తేదీ: అక్టోబరు 11
పరిశీలన: అక్టోబరు 12
ఉపసంహరణ: అక్టోబరు 15
రెండో విడత ఎంపీటీసీ (2,786) జడ్పీటీసీ (273) ఎన్నికలు
నామినేషన్ల స్వీకరణ ప్రారంభం: అక్టోబరు 13
చివరి తేదీ: అక్టోబరు 15
పరిశీలన: అక్టోబరు 16
ఉపసంహరణ: అక్టోబరు 19

పంచాయతీ ఎన్నికల షెడ్యూల్
మొదటి విడత సర్పంచులు (1,998), వార్డు సభ్యుల (17,110) ఎన్నికలు
నామినేషన్ల స్వీకరణ ప్రారంభం: అక్టోబరు 17
చివరి తేదీ: 19
పరిశీలన: 20
ఉపసంహరణ: అక్టోబరు 23
రెండో విడత సర్పంచులు (5,414), వార్డు సభ్యుల (47,890) ఎన్నికలు
నామినేషన్ల స్వీకరణ ప్రారంభం: అక్టోబరు 21
చివరి తేదీ: 23
పరిశీలన: 24
ఉపసంహరణ: అక్టోబరు 27
మూడో విడత సర్పంచులు (5,321) వార్డు సభ్యుల (47,288) ఎన్నికలు
నామినేషన్ల స్వీకరణ ప్రారంభం: అక్టోబరు 25
చివరి తేదీ: 27 పరిశీలన: 28
ఉపసంహరణ: అక్టోబరు 31

ఓటర్ల వివరాలిలా... రాష్ట్రంలో మొత్తం ఓటర్లు: 1,67,03,168
పురుషులు: 81,65,894 మహిళలు: 85,36,770
ఇతరులు: 504

# వారు కాంగ్రెస్‌లో చేరడం ప్రత్యక్షంగా చూశారా?

**హైదరాబాద్:**
"భారత రాష్ట్ర సమితి నుంచి కాంగ్రెస్‌లోకి ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించడాన్ని మీరు ప్రత్యక్షంగా చూశారా? ఆ సమయంలో మీరు అక్కడ ఉన్నారా? మీరు అక్కడ లేనప్పుడు.. మీడియాలో వచ్చిన కథనాలను ఆధారాలుగా ఎలా చూపుతారు?" అని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, చింతా ప్రభాకర్‌లను శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, కాలే యాదయ్య, గూడెం మహిపాల్‌రెడ్డిల తరఫు న్యాయవాదులు ప్రశ్నించినట్లు తెలిసింది. ఫిర్యాదు చేసిన ఒక్కో ఎమ్మెల్యేను వారు సుమారు 35–40 ప్రశ్నలు అడిగినట్లు తెలుస్తోంది.

భారత రాష్ట్ర సమితి నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించారంటూ బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిపై పల్లా రాజేశ్వర్‌రెడ్డి... అరెకపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్‌లపై కల్వకుంట్ల సంజయ్... పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎం.సంజయ్‌లపై జగదీశ్‌రెడ్డి... గూడెం మహిపాల్‌రెడ్డి, కాలే యాదయ్యలపై చింతా ప్రభాకర్... తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిలపై కేపీ వివేకానంద... దానం నాగేందర్‌పై పాడి కౌశిక్‌రెడ్డి గతంలో అసెంబ్లీ స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. వీటిపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ సమక్షంలో సోమవారం విచారణ ప్రారంభించారు. ఫిరాయింపులపై ఫిర్యాదు చేసిన భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేల తరఫు న్యాయవాదులు కూడా దీనికి హాజరయ్యారు.

అన్నీ అవాస్తవాలు.. కాదు, ఆ ఆధారాలు నిజాలే..

తొలుత ఫిర్యాదు చేసిన భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కల్వకుంట్ల సంజయ్, చింతా ప్రభాకర్‌లను.. ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు కృష్ణమోహన్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, కాలే యాదయ్య, మహిపాల్‌రెడ్డిల తరఫు న్యాయవాదులు వేర్వేరుగా క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. "పార్టీ ఫిరాయింపులపై మీరు చేసిన ఫిర్యాదులు వాస్తవం కాదు. ఆధారాలూ సరైనవి కావు. ముఖ్యమంత్రిని అన్ని పార్టీల ఎమ్మెల్యేలు కలుస్తుంటారు. ఈ ఎమ్మెల్యే కూడా తమ నియోజకవర్గ అభివృద్ధి పనుల కోసం కలిశారు. అందరూ చూస్తుండగానే కలిశారు కదా? అందులో తప్పేముంది? మీరు అక్కడ ప్రత్యక్షంగా లేరు. పార్టీ మారినట్లుగా మీరు స్వయంగా చూడలేదు. టీవీ ఛానెళ్లు, పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చిన కథనాలను ఆధారాలుగా చూపితే అవి ఎలా చెల్లుబాటు అవుతాయి? మీ పార్టీ నుంచి ఫిరాయింపులకు పాల్పడినట్లుగా భావిస్తే.. షోకాజ్ నోటీసులు ఏమైనా ఇచ్చారా? పార్టీ అంతర్గత సమావేశాలకు పిలుస్తున్నారా?" అని న్యాయవాదులు ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది.

పార్టీ మారినట్లుగా సమర్పించిన ఫొటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసినట్లుగా ఉన్నాయని ఒక దశలో న్యాయవాదులు పేర్కొనగా... దీనిపై భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం. "పార్టీ ఫిరాయింపులకు పాల్పడినట్లుగా మేము ప్రత్యక్షంగా చూడలేదు. అయినా, వారు ముఖ్యమంత్రి సమక్షంలో పార్టీ మారారు. వారే స్వయంగా మీడియాతో చెప్పారు. తమ సామాజిక మాధ్యమ వేదికల్లోనూ పోస్టులు పెట్టారు. సీఎంతో ఉన్న ఫొటోలను మార్ఫింగ్ అని ఎలా అంటారు? సీఎం ఫొటోలను మార్ఫింగ్ చేయడం నేరపూరిత చర్య. ప్రభుత్వం దీన్ని మార్ఫింగ్‌గా భావిస్తే.. చట్టపరంగా విచారణకు ఆదేశించాలి. మేము సమర్పించిన ఆధారాలన్నీ వాస్తవాలే" అని పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డాక్టర్ సంజయ్, చింతా ప్రభాకర్ స్పష్టంగా చెప్పినట్లు తెలిసింది.

అసెంబ్లీలో కేటీఆర్‌ను బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కలిశారని ఆయన తరఫు న్యాయవాది పేర్కొనగా... శాసనసభ సమావేశాల సందర్భంగా అనేకమంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మర్యాదపూర్వకంగా కలుస్తుంటారని, కేటీఆర్‌ను కలిసినంత మాత్రాన అది పార్టీ ఫిరాయింపులకు పాల్పడలేదని ధ్రువీకరించినట్లు కాదని పల్లా రాజేశ్వర్‌రెడ్డి చెప్పినట్లు సమాచారం. 'భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ తమ పార్టీ ఎమ్మెల్యేలను కలుస్తున్నారా? అసెంబ్లీకి వస్తున్నారా?' వంటి ప్రశ్నలను న్యాయవాదులు సంధించగా.. అది ఈ విచారణకు సంబంధం లేని అంశమని, అనవసర ప్రశ్నలతో తప్పుదోవ పట్టించవద్దని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు అభ్యంతరం తెలిపినట్లు తెలిసింది. సభాపతి సమక్షంలో జరిగిన విచారణ అంశాలను శాసనసభ అధికారులు నోట్ చేసుకున్నారు.

పార్టీ ఫిరాయింపు నోటీసులు స్వీకరించిన బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, కాలే యాదయ్య, గూడెం మహిపాల్‌రెడ్డిలను వారిపై ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల తరఫు న్యాయవాదులు బుధవారం క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తారు. మిగిలిన ఆరుగురిలో దానం నాగేందర్, కడియం శ్రీహరి ఇప్పటివరకూ స్పీకర్‌కు వివరణ ఇవ్వలేదని తెలిసింది. అరెకపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్, తెల్లం వెంకట్రావ్‌లను, వారిపై ఫిర్యాదు చేసిన డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జగదీశ్‌రెడ్డి, కేపీ వివేకానందలను విచారించాల్సి ఉంది. వచ్చే నెల 6వ తేదీ నుంచి 23 వరకు స్పీకర్ విదేశీ పర్యటనకు వెళ్లనుండటంతో.. 5వ తేదీలోగా విచారణను పూర్తి చేస్తారా? విదేశీ పర్యటన నుంచి తిరిగివచ్చాక విచారణ తేదీలను ప్రకటిస్తారా? అనేది ఇంకా స్పష్టం కాలేదు.

అసంబద్ధ ప్రశ్నలు వేసినా ఓపికగా సమాధానాలిచ్చాం: పల్లా, సంజయ్, ప్రభాకర్

10 మంది భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిన విషయం బహిరంగ రహస్యమని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, చింత ప్రభాకర్ పేర్కొన్నారు. స్పీకర్ సమక్షంలో న్యాయ విచారణ ముగిసిన అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో వారు మాట్లాడారు. "ఫిరాయింపు ఎమ్మెల్యేల తరఫున వచ్చిన న్యాయవాదులు అసంబద్ధ ప్రశ్నలు వేశారు. అయినా ఓపికగా సమాధానం చెప్పాం. ఫిరాయించినవారిపై అనర్హత వేటు వేయాలని స్పష్టంగా చెప్పాం. ఫిరాయింపు ఎమ్మెల్యేలను మా న్యాయవాదులు అక్టోబరు 1న క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తారు" అని తెలిపారు.

# అత్యధిక స్థానాల్లో గెలుపే లక్ష్యం

**హైదరాబాద్:**
స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో విజయం సాధించడమే లక్ష్యంగా వ్యూహాలకు కాంగ్రెస్ పదును పెడుతోంది. ప్రతి జిల్లాలో 80–90 శాతం స్థానాలను గెలిచితీరాలని నేతలకు తాజాగా స్పష్టం చేసింది. సోమవారం ఎన్నికల షెడ్యూలు విడుదల కావడంతో ముఖ్య నేతలతో రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయాలని ఏఐసీసీ సూచించింది. 2–3 రోజుల్లో జరిగే ఈ సమావేశంలో ప్రచార వ్యూహాలను రూపొందించనున్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులు, శాసనసభ్యులతో పాటు పార్టీ ఎమ్మెల్యేలు లేని నియోజకవర్గాల్లో అప్పట్లో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థులతో పాటు పార్టీలో చేరిన ముఖ్య నేతలకు 'స్థానికం'లో గెలుపు సాధించేలా కీలక బాధ్యతలు అప్పగించాలని పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. ఏయే మండలాలు, జిల్లా పరిషత్‌లను పార్టీ తప్పనిసరిగా గెలుస్తుంది... ఎక్కడెక్కడ విజయావకాశాలు ఉన్నాయనే వివరాలను నియోజకవర్గాల సమన్వయకర్తలు, ఇన్‌ఛార్జి నేతల నుంచి పీసీసీ సేకరిస్తోంది. నేతల మధ్య విభేదాలున్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో వాటి ప్రభావం ఎన్నికలపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఇన్‌ఛార్జి మంత్రులకు సూచించినట్లు సమాచారం.

పార్టీ ఎమ్మెల్యేలు లేని నియోజకవర్గాల్లో...

అసెంబ్లీ ఎన్నికల్లో 64 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ విజయం సాధించగా, కొత్తగూడెంలో మిత్రపక్షం సీపీఐ గెలుపొందింది. మరో 10 నియోజకవర్గాల్లోనూ ఇతర పార్టీల నేతలు, ఎమ్మెల్యేల మద్దతు కాంగ్రెస్‌కే ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ 75 నియోజకవర్గాలు తప్ప మిగిలిన చోట్ల పార్టీ అభ్యర్థుల విజయానికి ఇన్‌ఛార్జి మంత్రులు, సంబంధిత జిల్లాల మంత్రులు కీలక బాధ్యత తీసుకోవాలని ఏఐసీసీ సూచించినట్లు నేతలు తెలిపారు. లోక్‌సభ నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జులు, అసెంబ్లీ సెగ్మెంట్ల సమన్వయకర్తల నుంచి పార్టీ గెలుపు అవకాశాలపై వివరాలు సేకరిస్తున్నారు. కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇతర పార్టీల నుంచి చేరినవారికి, పాత కాంగ్రెస్ నేతలకు మధ్య సఖ్యత లోపిస్తుండటంతో... ఆయాచోట్ల స్థానిక ఎన్నికల్లో వారిని సమష్టిగా నడిపించే బాధ్యతను పీసీసీ తీసుకోవాలని పార్టీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సూచించినట్లు తెలిసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నేతలందరూ కలసికట్టుగా పనిచేసి పార్టీని గెలిపించాలని పీసీసీ సూచించినట్లు తాజా సమాచారం. మరికొన్ని నియోజకవర్గాల నేతలతోనూ రాష్ట్రస్థాయి ముఖ్య నేతలు మాట్లాడుతున్నట్లు తెలుస్తోంది.

ఇంటింటి ప్రచారంపై దృష్టి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, గ్యారంటీ హామీల అమలుకు తీసుకున్న చర్యల గురించి ఇంటింటి ప్రచారం నిర్వహించడంపై దృష్టి పెట్టాలని అన్ని జిల్లాల నేతలకు, ఎమ్మెల్యేలకు పార్టీ సూచించింది. రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, పేదల ఇళ్లకు నెలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ.500కే గ్యాస్ సిలిండర్ల పంపిణీ వంటి పథకాలతో పాటు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు తీసుకున్న చర్యలపై విస్తృత ప్రచారం చేయాలని అన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ(డీసీసీ)లకు సూచించినట్లు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ 'ఈనాడు'కు తెలిపారు. ప్రజల్లో బలం ఉన్నవారిని, పార్టీ కోసం కష్టపడినవారినే ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు అభ్యర్థులుగా ఎంపిక చేయాలని ఏఐసీసీ స్పష్టం చేసిందన్నారు. భాజపా, భారత రాష్ట్ర సమితి గట్టి పోటీనిచ్చే స్థానాల్లో గెలిచేందుకు ప్రత్యేక వ్యూహాలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలే పార్టీని గెలిపిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

### ఉమెన్ చండీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సందన వేణి మహేంద్ర నాథ్ యాదవ్ అధ్యక్షతన

# 350 మందికి ఉచిత అద్దాలు, 168 మందికి ఉచిత ఆపరేషన్

ఏఎం న్యూస్ / హైదరాబాద్ : హైదరాబాద్ ఓల్డ్ బోయిన్పల్లిలో అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కౌన్సిల్ మెంబర్ సందన వేణి మహేంద్ర నాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఓల్డ్ బోయిన్ పెల్లిలో ఎంఎంఆర్ గార్డెన్‌లో ఉమెన్ చండీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉమెన్ చండి ఫౌండేషన్ వరు ఉచిత హై క్యాంపు పెట్టించి 350 మందికి ఉచిత అద్దాలు ఇచ్చుట 168 మందికి ఉచిత ఆపరేషన్ చేయించుట కార్యక్రమం నిర్వహించడం జరిగింది కేరళ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయులు ఉమెన్ చండి కుమారుడు కేరళ ఎమ్మెల్యే చండీ ఉమెన్ మరియు ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహయ్య యాదవ్ ముఖ్యఅతిథులుగా హాజరై నిరుపేదలకు అద్దాల పంపిణీ కార్యక్రమం చేస్తూ ఆపరేషన్ అర్హులైన వారికి ఉచిత ఆపరేషన్ చేపించుట జరుగుతుంది కార్యక్రమంలో ముఖ్య అతిథులైన ఎమ్మెల్యే చండీ ఉమెన్‌కి కార్పొరేటర్ ముద్దం నరసింహయ్య యాదవ్‌కి సందన వేణి మహేంద్ర యాదవ్‌కి గజమాలతో ఘనంగా సన్మానం చేసి తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాటాడుతూ ఈ యాదవ ముద్దుబిడ్డలు కార్పొరేటర్ ముద్ద నరసింహయ్య యాదవ్ సంజన వేణిన వేణి మహేంద్ర నాథ్ యాదవ్‌లు నిరంతరం నిరుపేదల కోసమే పడి తప్పించే మంచి మనసున్న గొప్ప వ్యక్తిలు ఈరోజు 518 మంది నిరుపేదలకు ఉచిత అద్దాలు ఆపరేషన్ చేపించుట సహాయం చేసి మానవత్వం చాటుకున్నారు స్వర్గీయులు మాజీ ముఖ్యమంత్రి ఉమెన్ చెండి ఫోటోకు పూల మాల లేసి ఘనంగా నివాళులర్పిం చడం జరిగింది అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం సంగం రాష్ట్ర అధ్యక్షులు సోధాని భూమన్న యాదవ్ ఉమెన్ చండీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ మోహన్ నరసింహులు యాదవ్ ఎంకే రాజేష్ రాజమాత ఫౌండేషన్ ఉదయ్ కుమార్ కాటవేణి మహేష్ యాదవ్ వేల్పుల నాగరాజు యాదవ్ శ్రీనివాస్ యాదవ్ మోహన్ యాదవ్ పాల్గొన్నారు.



## నాచారం ఓయూ ఎలక్ట్రానిక్ ప్రెస్ క్లబ్ ఎన్నిక..

ఏ ఎం న్యూస్ ఓయూ:



నాచారం ఓయూ (ఎలక్ట్రానిక్) ప్రెస్ క్లబ్ నూతన కమిటీ నీ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం సాయంత్రం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ సలహాదారులు నరసింహా రాజు (సాక్షి) అధ్యక్షులు గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, ప్రధాన కార్యదర్శి కిరణ్, ఉపాధ్యక్షులు విశ్వం గౌడ్, పనింద్ర చారి, కోశాధికారి ఫిరోజ్, కార్యదర్శి జాఫర్ తో పాటు కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు.

## కూకట్పల్లిలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు కూకట్పల్లిలో గత తొమ్మిది రోజుల నుండి ఘనంగా జరుగుతున్నాయి. సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని పోటాపోటీగా కూకట్పల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున బతుకమ్మలను ఏర్పాటు చేసి పవిత్రంగా పూజలు చేసి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తు వస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం కూడా కూకట్పల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. కూకట్పల్లి కి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కురుమయ్య గారి కొండలరావు, ఎమ్మెల్సీ కుర్మయ్య గారి నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అతిపెద్ద బతకమ్మ పలువురుని ఆకర్షించింది. ఈ సందర్భంగా ఇంటి నుండి పెద్ద ఎత్తున ఊరేగింపుగా తీసుకువెళ్లి కూకట్పల్లి హనుమాన్ టెంపుల్ దగ్గర పెట్టి బతుకమ్మ చుట్టూ ఆటలు ఆడి పాటలు పాడి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి తదనంతరం ఐడియల్ లేక్కు నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ప్రాంతానికి చెందిన పలువురు నాయకులు వ్యాపార వాణిజ్యవేతలు పాల్గొన్నారు.

## కెపిహెచ్బిలో మిరాయి హీరోయిన్ రితిక నాయక్ సందడి

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



కూకట్ పల్లి కేపి.హెచ్.బి కాలనీ లో మిరాయ్ సినిమా హీరోయిన్ రితిక నాయక్ సందడి చేశారు. నూతనంగా ఏర్పాటుచేసిన మా జ్యువెలరీ కి సంబంధించి తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటి షోరూంను కేపి.హెచ్.బి కాలనీ లోని 3వ ఫేజ్ లో ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం బంగారం ధరలు ఆకాశం తాకుతున్న వేల వినియోగదారులకు అందుబాటులో ఉండేలా డిజైన్ల ఉన్నాయి అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 2 షో రూమ్స్ ఉండగా తెలంగాణ మొదటి షో రూమ్ ను నెలకొల్పామని నిర్వాహకులు మీ మా సుధాకర్ వెల్లడించారు. సరసమైన ధరలో వివిధ రకాల డిజైన్లతో ప్రతి ఒక్కరికి నచ్చేలా కష్టం ఇది కూడా చేస్తామని అన్నారు. తమ ప్రత్యేక వచ్చి రాగి తో ఆభరణాలు తయారు చేసి వాటి మీద 24 క్యారెట్స్ గోల్డ్ షీట్ తో తయారు చేస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. రెండు గ్రాముల నుండి బంగారు ఆభరణాలు ప్రారంభించి వినియోగదారులకు అవసరమైన విధంగా అన్ని రకాలుగా తయారు చేస్తామని తెలిపారు. బయట 100 గ్రాముల తో తయారు చేసే ఆభరణాలు తో పోలిస్తే మా దగ్గర 10 గ్రామాలు చేసి ఇస్తాం అన్నారు. వాటి నాణ్యత,నిర్వహణ కూడా సులభం అని 4 తరాలు అయిన కూడా అలానే ఉంటాయి అని వాటికి మా భరోసా అని వెల్లడించారు.

### నాచారం అన్నపూర్ణ కాలనీలో

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు..

ఏ ఎం న్యూస్ ఓయూ:



సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాచారం అన్నపూర్ణ కాలనీలో టిఆర్ఎస్ నాయకులు విఠల్ యాదవ్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ఆడపడుచులందరూ ఒకచోట చేరి బతుకమ్మ పేర్చి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆడి పాడారు.. ఆడపడుచులు తీరొక్క పూలతో సద్దుల బతుకమ్మను పేర్చి అమ్మవారి రూపాన్ని బతుకమ్మను ప్రత్యేకంగా పేర్చారు. బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ చుట్టు తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడపడుచులు అందరూ చేయి చేయి పట్టుకొని ఆడి పాడారు. అంతేకాకుండా దాండియా పాటలతో సందడి చేశారు.. ఈ బతుకమ్మ ఉత్సవాలలో నాచారం రాఘవేంద్ర నగర్ అన్నపూర్ణ కాలనీ మహిళలు కాంచన, బాలమని, నవ్య, ఉష, రమ, తదితర మహిళలు పాల్గొని సందడి చేశారు..

### కూకట్పల్లిలో ప్రముఖ వ్యాపారవేత్త కురుమయ్య గారి కొండలరావు

## ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు...

వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ కురుమయ్య గారి నవీన్ కుమార్...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు కూకట్పల్లిలో గత తొమ్మిది రోజుల నుండి ఘనంగా జరుగుతున్నాయి. సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని పోటాపోటీగా కూకట్పల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున బతుకమ్మలను ఏర్పాటు చేసి పవిత్రంగా పూజలు చేసి బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహిస్తు వస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం కూడా కూకట్పల్లి గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. కూకట్పల్లికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కురుమయ్య కొండలరావు, ఎమ్మెల్సీ కుర్మయ్య నవీన్ కుమార్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అతిపెద్ద బతకమ్మ పలువురుని ఆకర్షించింది. ఈ సందర్భంగా వారి ఇంటి నుండి బతుకమ్మను పెద్ద ఎత్తున ఊరేగింపుగా తీసుకు వెళ్లి కూకట్పల్లి హనుమాన్ టెంపుల్ దగ్గర పెట్టి బతుకమ్మ చుట్టూ ఆటలు ఆడి పాటలు పాడి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి తదనంతరం ఐడియల్ చెరువులో నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ప్రాంతానికి చెందిన పలువురు నాయకులు వ్యాపార వాణిజ్యవేతలు పాల్గొన్నారు.

## కంజర్ల విజయ లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



బతుకమ్మ అంటే తెలంగాణ లో మహిళలకు ఎంతో ఇష్టమైన పండుగ, తెలంగాణ రాష్ట్ర లో దసరా పండుగ నవరాత్రులలో భాగం గా మహిళలు దసరా నవరాత్రుల (11 రోజులు) తంగేడి పూలు,చిట్టి చేమంతి,బంతి,చేమంతి, వివిధ రకాల పూలతో బతుకమ్మ అమ్మవారిని అలంకరించి కుటుంబ సభ్యులైన అక్కా, చెల్లెలు, వారి పిల్లలు,తోటి మహిళా మిత్రులు,(కాలనిలో కూడళ్ళలో,ఒక ప్రదేశం లో, ఆలయాల వద్ద, వారి ఇంటి ముందు) అందరూ కలిసి బతుకమ్మ ఉయ్యాలో,బతుకమ్మ ఉయ్యాలో అంటూ భక్తి తో నృత్యం చేస్తూ బతుకమ్మ పండుగ వేడుకలను ఘనం గా జరుపుకుంటారు ఈ నవ రాత్రుల ఉత్సవాల లో భాగం గా జూబ్లిహిల్స్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, అందరిని కలుపుకొని పోయే నాయకురాలు,అక్కా అని పిలిస్తే నేనున్నా అని పలికే కంజర్ల విజయ లక్ష్మి తాను చిన్నప్పటి నుండి ఎంతో భక్తి గా కొలిచే బతుకమ్మ పండుగ వేడుకల ను తోటి మహిళల కోసం( జూబ్లిహిల్స్ నియోజక వర్గం లోని) యూసుఫ్ గూడా డివిజన్ పరిధిలోని చెక్ పోస్ట్ వద్ద ఉన్న మహమ్మద్ ఫంక్షన్ హాల్ లో ఘనం గా నిర్వహించారు ఈ కార్య క్రమం లో వేలాది మంది మహిళలు బతుకమ్మ పండుగ వేడుకలలో పాల్గొన్నారు. విజయ లక్ష్మి బతుకమ్మ ను ఎత్తుకొని మహిళలతో బతుకమ్మ ఆడి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ కార్య క్రమం లో మంత్రి భట్టి విక్రమార్క సతీమణి ,తో పాటు ఖైరతాబాద్ నియోజక వర్గ కార్పొరేటర్ విజయ రెడ్డి పాల్గొని విజయ లక్ష్మి తో బతుకమ్మ పండుగ సంబరాలలో పాల్గొన్నారు ఈ కార్య క్రమానికి వచ్చిన ప్రతి ఆడపడుచులకు చీరను అందచేశారు విజయ లక్ష్మి. ఈకార్య క్రమం ఇంత ఘనం గా సాగటం లో అందరిని కలుపుకొని పోయే, సోషల్ వర్కర్, రాజు యాదవ్( బిల్డర్) కృషి అభినందనీయం. రాజు యాదవ్ కి సహాయకారిగా అబ్బు ఉండి ఈ కార్య క్రమం విజయవంతం కావటంలో తన వంతు పాత్ర పోషించారు.

### ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్

## ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో "మానవహారం"

ఏ ఎం న్యూస్ ఓయూ:







ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ప్రాంగణంలో ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు "మానవహారం" కార్యక్రమం చేయడం జరిగినది.ఓయూ లో దీర్ఘకాలికంగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తూ శ్రమదోపిడీకి గురవుతున్న ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు "మినిమం టైంస్కేల్" ను వర్తింపజేయాలని తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేస్తూ ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో "మానవహారం" కార్యక్రమం ద్వారా మా దీర్ఘకాలిక సమస్యను తెలపడం జరిగినది.ఈకార్యక్రమంలో ఓయూ నాన్ టీచింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సూర్యచందర్, ప్రధానకార్యదర్శి చేర్యాల.శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాగిణి, ఉపాధ్యక్షులు: డాక్టర్.కె. వీరేశం,యారాల.రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీస్:కట్కూరి.శ్రీకాంత్, U.చంద్రశేఖర్, మహ్మద్.ముజాహెద్, మహ్మద్.హుస్సేన్ పాషా,సెక్రెటరీలు:యం. శ్రీనివాస్ రెడ్డి,మరియు జాయింట్ సెక్రటరీ.మన్నే వెంకట్ ముదిరాజ్ ,మరియు శివకుమార్,రాజ్యలక్ష్మి, రోసిలిన్, రంగన్న, కృష్ణ,గీత,అంబరాని,ప్రభాకర్, వెంకట్ రెడ్డి, దినేష్, శ్రీనివాస్, సీతయ్య మొదలగువారు పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు ఇంట్లో సద్దుల బతుకమ్మ వేడుకలు

అతిపెద్ద బతుకమ్మతో ఊరేగింపు, ఆటపాటలతో నిమజ్జన కార్యక్రమం

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :




కూకట్పల్లి ప్రాంతానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఇంట్లో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండి అతిపెద్ద బతుకమ్మను వివిధ రకాల పూలతో అందంగా అలంకరించి పవిత్రంగా పూజలు చేసి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా బతుకమ్మను తీసుకువెళ్లి కూకట్పల్లిలో ఒకచోట ఉంచి అక్కడ బతుకమ్మ చుట్టూ కుటుంబ సభ్యులు ఆడి పాడి అనంతరం ఐడియల్ చెరువులో నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్పల్లి ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు.

### రాగుల సాయి కుమార్ ఆహ్వానం మేరకు

## అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న పలువురు

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



సంకల్ప శక్తి యూత్ అసోసియేషన్ నిర్వాహకులు,జూబ్లిహిల్స్ నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, అన్నా అని పిలిస్తే నేనున్నా అని పలికే రాగుల సాయి కుమార్ యూసుఫ్ గూడా డివిజన్ పరిధిలోని లక్ష్మీ నరసింహ నగర్ రోడ్( శీకృష్ణ నగర్ పోచమ్మ తల్లి ఆలయం ముందు ఉన్న మెయిన్ రోడ్‌లో సంకల్ప శక్తి యూత్ అస్సోసియేషన్ సభ్యులందరితో దసర పండుగ నవరాత్రుల సందర్భంగా అమ్మవారి మండపం ను ఏర్పాటు చేశారు ఈ దసరా పండుగ నవరాత్రుల లో భాగంగా సప్తమి తిది సోమవారం రాత్రి అమ్మవారి ప్రాంగణం ముందు అన్న ప్రసాద కార్య క్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో దాదాపుగా 2500 మంది భక్తులకు పైగా వచ్చి అన్న ప్రసాదాన్ని తీసుకొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ అన్న ప్రసాద కార్య క్రమానికి రాగుల సాయి కుమార్ ఆహ్వాన మేరకు మధురానగర్ పోలీస్ స్టేషన్ సి ఐ ప్రభాకర్, భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకాల దీపక్ రెడ్డి, తో పాటు డి,ప్రేమ్ కుమార్( జెనరల్ సెక్రటరీ), జూబ్లిహిల్స్ నియోజక వర్గ బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు గంగరాజు ,తో పాటు సోషల్ వర్కర్, టీ, సంతోష్ పాల్గొని అమ్మవారి కరుణ కటాక్షలకు పాత్రులు అయ్యారు .భారతీయ జనతా పార్టీ మహిళా నాయకు రాళ్లు, కార్య కర్తలు వచ్చి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు పాల్గొన్నారు వచ్చిన అతిధులందరికీ రాగుల సాయి కుమార్ అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందచేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు మహిళలు మండపంలో బతుకమ్మ ను పెట్టి చేసిన భక్తి నృత్యం అందరిని ఆకట్టుకుంది ఈ కార్య క్రమం ఇంత ఘనం గా జరగటం లో శివ తో పాటు సంకల్ప శక్తి యూత్ అసోసియేషన్ సభ్యుల(దాదాపుగా 80 కి పైగా యువకులు) కృషి అభినందనీయం.



### ప్రజా సంక్షేమ పథకాలను, ఇచ్చిన హామీలను

## ఒక్కొక్కటిగా అమలుపరుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :




ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్కటిగా ప్రజా సంక్షేమ పథకాలను హామీలను వాగ్దానాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసుకుంటూ వస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. దళితులు గిరిజనులు మైనార్టీలు వెనకబడిన తరగతుల ప్రజల క్షేమం సంక్షేమం కోరే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఎన్నికల్లో 42% బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేసిన సందర్భంగా కూకట్పల్లి పురపాలక సంస్థ కార్యాలయం వద్ద బండి రమేష్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇందిరమ్మ ఆశయాలను రాజీవ్ గాంధీ ఆలోచనలను సోనియమ్మ సూచనలను రాహుల్ గాంధీ మార్గదర్శకాలను ఆచరిస్తూ బిసి ప్రజలంతా ఎన్నో ఏండ్ల నుండి ఎదురు చూస్తున్న 42 శాతం రిజర్వేషన్లు ప్రతిపక్షాలు దాన్ని అమలుకు నోచుకోకుండా ఎన్ని అడ్డంకులు సృష్టించినా న్యాయ పరంగా ఎన్ని అవరోధాలు ఎదురైనా అన్నిటిని ఎదుర్కొని మన రేవంత్ సర్కార్ ఇచ్చిన మాటకు కట్టుబడి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ప్రజా ప్రభుత్వం జీఓ జారీ చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం అని ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ తపించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము వేణు, తూము సంతోష్, గోపిశెట్టి రాఘవేందర్, బాకీ, సలీం, మధు, నయీమ్, నరసింహ యాదవ్, తోటరాజు, చున్నుపాష, సచిన్, తోటరాజు ,కల్పన ,జోజమ్మ, సంధ్య, కర్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ రాజు నగర్ వద్ద ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు...

దుర్గ మాత పూజలో పాల్గొన్న బిఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఏ.ఎస్ రాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన దుర్గా మాత మండపాన్ని బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా సరస్వతి మాతగా అలంకరించిన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### ఆల్విన్ కాలనీలోని శిల్ప బృందావనంలో

## ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ వేడుకల్లో భాగంగా చివరి రోజైన సద్దుల బతుకమ్మ వేడుకలు ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శిల్ప బృందావనంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో శేలింగంపల్లి నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శిల్పా బృందావనం కాలనీకి చెందిన ఎర్రబెల్లి రజనీ, మాధవి, పద్మ, సౌజన్య, షాలిని, వినీలా, సరస్వతి, మైథిలి, రాధిక, బేబీ ఆయిషి, దివిషా, అర్చన తదితరులు కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆట పాటలతో సద్దుల బతుకమ్మ వేడుకలను అంతరంగ వైభవంగా జరుపుకున్నారు.

### కూకట్పల్లిలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో

## పాల్గొన్న కార్పొరేటర్ రోజా దేవి రంగారావు...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



కూకట్పల్లి నియోజకవర్గం కూకట్ పల్లి గ్రామంలోసద్దుల బతుకమ్మ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు సతీమణి మాధవరం లక్ష్మీబాయి, స్థానిక మహిళలతో కలసి పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొని బతుకమ్మ వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.